నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

వరంగల్ హనుమకొండ

మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు PAGES : 16


- ఆటో కార్మికులను ఆదుకుంటం.. ఫిట్‌నెస్, పర్మిట్ ట్యాక్స్ జీరో చేస్తం
- కడియంను గెలిపిస్తే అడిగినవన్నీ ఇచ్చే బాధ్యత నాది.. శ్రీహరి చరిత్ర చాలా పెద్దది
- ఆయన వస్తే ఘనపురం బ్రహ్మాండంగా అభివృద్ధి అయితది
- శ్రీహరికి టికెటిచ్చినా డాక్టర్ రాజయ్యను చిన్నచూపు చూడం
- ఆయన మంచి పదవిలో ప్రజాసేవలో ఉంటడు
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అప్‌గ్రేడ్




అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, అభ్యర్థి కడియం శ్రీహరి

# స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీ చేస్తం

'బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించండి.. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీ చేస్తం.. ఆటో కార్మికులను ఆదుకుంటం.. ఆటోలకు ఫిట్‌నెస్, పర్మిట్ ట్యాక్స్ జీరో చేస్తం.. శ్రీహరికి గొప్ప చరిత్ర ఉన్నది.. ఆయనను గెలిపిస్తే మీరు అడిగినవన్నీ ఇచ్చే బాధ్యత నాది' అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ శివారు శివారెడ్డిపల్లిలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు కనీవినీ ఎరుగని తీరులో తరలివచ్చిన ప్రజలనుద్దేశించి బీఆర్ఎస్ అధినేత మాట్లాడారు. శ్రీహరికి టికెటిచ్చినా డాక్టర్ రాజయ్యను చిన్నచూపు చూడబోమని, ఆయనకు కూడా బ్రహ్మాండమైన హోదా ఉంటుందని, మంచి పదవిలో ప్రజాసేవలోనే ఉంటారని, అందులో ఎలాంటి అనుమానం వద్దని సీఎం స్పష్టం చేశారు. 'శ్రీహరి మంత్రిగా ఉన్నప్పుడు, లేనప్పుడు ఘనపురం అభివృద్ధి, రైతులు, ప్రజల కోసం ఎట్లా తండ్లాడిండో మీ అందరికీ తెలుసు.. ఆయనను గెలిపిస్తే ఘనపురం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది' అని స్పష్టం చేశారు.

- జనగామ, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)


- మధ్య పేజీలో


మార్మోగిన 'గులాబీల జెండలే రామక' పాట

ఆకట్టుకున్న కళాబృందాల ఆటపాటలు

అంచనాకు మించి స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్

## స్టేషన్.. ఘనహోరు

దండులా కదిలివచ్చిన జనం





స్టేషన్‌ఘన్‌పూర్ సభకు భారీగాతరలివచ్చిన జనం



దాస్యంకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాన ప్రతిని అందజేస్తున్న భవానీనగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు

## కార్మికులకు అండగా ఉంటా..

- జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్న బీఆర్ఎస్
- రూ. 2 కోట్లతో కార్మిక సంఘం భవన నిర్మాణం
- నన్ను భారీ మెజార్టీతో గెలిపించండి
- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్


3లో


## ఆలోచించి ఓటు వేయండి



హసన్‌పర్తి : ప్రచారంలో మాట్లాడుతున్న అరూరి రమేశ్

- అభివృద్ధా.. ఆగం చేసేటోళ్లు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలి
- సంక్షేమ పాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం
- మళ్లీ ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..
- ఎమ్మెల్యే అరూరి రమేశ్
- హసన్‌పర్తి మండలంలో విస్తృత ప్రచారం